నర్సంపేట: మహేశ్వరంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు


నెక్కొండ: లగచర్ల రైతులకు మద్దతుగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి: మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి లగచర్ల రైతులను తక్షణమే విడుదల చేయాలని నినదిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

లగచర్ల రైతులకు మద్దతుగా..

- జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల నిరసన
- అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్
- అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాల అందజేత

నర్సంపేట, డిసెంబర్17: లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా మంగళవారం బీఆర్ఎస్ నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, నర్సంపేట మాజీ ఎంపీపీ నల్లా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపుమేరకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ నిరంకుశత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పాషా, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, ప్రవీణ్, ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, నాయకులు మండల శ్రీనివాస్, పెండ్యాల యాదగిరి, గోనె యువరాజ్, పుల్లూరి స్వామి, కొల్లూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మహేశ్వరలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు వినతిపత్రం అందజేశారు. క్లస్టర్ ఇన్‌చార్జీలు మోతె పద్మనాభరెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి, మచ్చిక నర్సయ్యగౌడ్, కడారి కుమారస్వామి, భూక్యా వీరన్న, మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరిపై నిరసన

నెక్కొండ/రాయపర్తి/కరీమాబాద్/నల్లబెల్లి: లగచర్ల రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తుండటాన్ని నిరసిస్తూ నెక్కొండలో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. న్యాయవాది కొమ్ము రమేశ్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేశ్‌నాయక్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, సొసైటీ మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. రాయపర్తి మండలంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, మహ్మద్ నయీం, గారె నర్సయ్య, పూస మధు, జక్కుల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. లగచర్ల బాధితులకు సంఘీభావంగా వరంగల్ 43వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు వరంగల్ జక్కలొద్దిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భూంపల్లి జయశంకర్, వంగపురి సదానందం, యాడల జగపతి, జోరిక సదానందం, మైదం శేఖర్, తేలు రాకేశ్, ఉసిల్ల కిరణ్, మైదం ఎలీషా పాల్గొన్నారు. నల్లబెల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ ప్రజాప్రతినిధులు జయరావ్, మోహన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, గందె శ్రీనివాస్‌గుప్తా, వెంకన్ననాయక్, గూబ రాజు, భట్టు సాంబయ్య, రాంబాబు, శ్రీనివాస్, చిన్నా, వీరస్వామి, మోహన్ పాల్గొన్నారు.

రైతులపై థర్డ్ డిగ్రీ సిగ్గుచేటు

సంగెం/వర్ధన్నపేట/దుగ్గొండి/చెన్నారావుపేట: రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి బేడీలతో తీసుకెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం తప్పదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు హెచ్చరించారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, జైలులో నిర్బంధించినందుకు సంగెంలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, సంగెం పీఏసీఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామియాదవ్, నాయకులు దొనికెల శ్రీనివాస్, పూజారి గోవర్ధన్‌గౌడ్, రంగరాజు నర్సింహస్వామి, దోపతి సమ్మయ్య, గుండేటి బాబు, పులి వీరస్వామిగౌడ్, కొనకటి మొగిలి, సాగర్‌రెడ్డి, యార బాలకృష్ణ, జున్న రాజు, బిచ్చానాయక్, జక్క మల్లయ్య, వాసం సాంబయ్య, కక్కెర్ల కుమారస్వామి, గన్ను సంపత్ పాల్గొన్నారు. వర్ధన్నపేటలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, రహీం, డాక్టర్ శ్రీనివాస్, సురేశ్, వేణుగోపాల్‌రావు, పిన్నింటి కళింగరావు, రాజమణి, ఎల్లస్వామి పాల్గొన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా దుగ్గొండి మండలంలోని వెంకటాపురంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య, సొసైటీ చైర్మన్ ఊరటి మహిపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. చెన్నారావుపేటలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యుడు రఫీ, కేశవరెడ్డి, దేవ్‌సింగ్, కుసుమ నరేందర్ పాల్గొన్నారు.

రైతులకు సీఎం క్షమాపణ చెప్పాలి

గీసుగొండ: సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన లగచర్లలో గిరిజనులు, దళితుల భూములు లాక్కొనే ప్రయత్నాన్ని అడ్డుకున్న వారిపై కేసులు పెట్టి జైలులో నిర్బంధించిన తీరు రాజ్యంగ విరుద్ధమని గీసుగొండ మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు అన్నారు. ఇందుకు నిరసనగా గీసుగొండలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రైతులను కొట్టించి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి, జైలులో పెట్టిన మూర్ఖుడు సీఎం రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. లగచర్ల రైతులకు క్షమాపణ చెప్పి బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి చల్లా వేణుగోపాల్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు శిరిశె శ్రీకాంత్, నాయకులు బోడకుంట్ల ప్రకాశ్, జక్కు మురళి, ముంత రాజయ్య, కొట్సుల కట్టయ్య,అంకతీ నాగేశ్వర్ రావు, గుర్రం రఘు, కొమురయ్య, ప్రమోద్, రాజు, లెనిన్, రాజేందర్, ప్రసాద్, మొగిలి, రాము, ప్రభాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలి

కాశీబుగ్గ: లగచర్ల రైతుల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదే భూమిలో రైతులు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హెచ్చరించారు. కాశీబుగ్గ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బీఆర్ఎస్ నేతలతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలులో నిర్బంధించడం దారుణమన్నారు. వెంటనే రైతులపై కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్లి రవి, మాజీ కార్పొరేటరు కుందారపు రాజేందర్, దండు దయాసాగర్, బీఆర్ఎస్ 19వ డివిజన్ అధ్యక్షుడు సిలువేరు పవన్, 20వ డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్, నాయకులు జక్కి యుగేంధర్, మడిపెల్లి లేమ్యూల్, పోలెపాక సీతయ్య, కుమార్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నరేందర్

కరీమాబాద్: వరంగల్‌లోని జక్కలొద్దిలో..

రాయపర్తిలో..

లగచర్ల రైతుల అక్రమ అరెస్టును నిరసిస్తూ సంగెంలోని అంబేద్కర్ కూడలి, చెన్నారావుపేటలో, గీసుగొండలో, దుగ్గొండిలో అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు

ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ. 8 లక్షలు లాస్

బండౌతాపురంలో యువకుడి ఆత్మహత్య

వర్ధన్నపేట, డిసెంబర్ 17: ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ. 8 లక్షలు పోగొట్టుకున్న ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బండౌతాపురంలో జరిగింది. గ్రామానికి చెందిన మరుపట్ల సోమయ్య, యాకమ్మ దంపతుల కుమారుడు హనూక్(30) పెట్రోల్ బంకులో పని చేస్తున్నాడు. ఏపీలోని వైజాగ్‌కు చెందిన ఓ యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లో పరిచమయ్యాడు. అతడితో బెట్టింగ్ ఆడడంతో క్రమంగా రూ. 8 లక్షల వరకు అప్పు చేసి డబ్బులు పోగొట్టుకున్నాడు. తీవ్ర మనోవేదనకు గురైన హనూక్ రెండు రోజుల క్రితం గ్రామ సమీపంలో పురుగుల మందు తాగి తాగాడు. స్థానికులు గుర్తించి దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం హనూక్ అంత్యక్రియలు పూర్తిగా చేశారు. కరోనా సమయంలో సోమయ్య, యాకమ్మ దంపతుల పెద్ద కుమారుడు మృతి చెందగా, చిన్న కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో వారు కన్నీరుమున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

నల్లబెల్లి, డిసెంబర్ 17: వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. మండలకేంద్రంలో మంగళవారం బైక్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న వృద్ధురాలిని ఢీకొట్టడంతో గాయపడింది. ఎస్సై గోవర్ధన్ పోలీసు వాహనంలో ఆమెను నర్సంపేటకు తరలించారు. అలాగే, నారక్కపేటలో 15 రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో మల్టీపర్పస్ వర్కర్ అజయ్ జీపీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా గ్రామస్తులకు తాగునీరు చేరవేస్తున్న క్రమంలో మామిండ్లవీరయ్యపల్లికి చెందిన ఎర్ర మల్లారెడ్డి, అతడి భార్య అన్నమ్మ బైక్‌పై 365 జాతీయ రహదారిపై వెళ్తుండగా నారక్కపేట వద్ద ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో ఇద్దరు గాయడ్డారు. వారిని నర్సంపేటకు తరలించగా, అన్నమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నర్సంపేట, డిసెంబర్ 17: ఆర్టీసీ ఉద్యోగులు సైబర్ నేరాలపై పూర్తి అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ అవేర్నెస్ ట్రైనర్ ఐ.రాజేంద్రప్రసాద్ సూచించారు. ఆర్టీసీ నర్సంపేట డిపోలో మేనేజర్ ప్రసూనలక్ష్మి ఆధ్వర్యంలో ఉద్యోగులకు సైబర్ నేరాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఏపీకే ఫైల్స్ తీసివేయడం, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటీపీ చెప్పడం వంటివి చేయొద్దన్నారు. అనుకోని సమయంలో ఓటీపీ చెప్పితే గంటలోగా 1930, 100కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో నర్సంపేట ట్రైనీ ఎస్సై రోహిత్, డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, అసిస్టెంట్ ఇంజినీర్ ప్రభాకర్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ డీఎస్ నారాయణ, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

సెల్ టవరెక్కి ఒకరి ఆత్మహత్యాయత్నం

గిర్మాజీపేట, డిసెంబర్ 17: కుటుంబ తగాదాలతో మనస్తాపం చెంది ఒకరు సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన మంగళవారం ఖిలావరంగల్‌లో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఖిలావరంగల్‌కు చెందిన గన్నారపు దాసు(45) కుటుంబ తగాదాలతో మనస్తాపం చెందాడు. ఈ మేరకు ఖిలావరంగల్‌లో సెల్ టవర్ ఎక్కాడు. మిల్‌కాలనీ పోలీసులు, కుటుంబ సభ్యులు నచ్చజెప్పగా కిందకు దిగి వచ్చాడు.

రెండు రోజులు తాగునీటి సరఫరా బంద్

వరంగల్, డిసెంబర్ 17: వరంగల్ అండర్ రైల్వేగేట్ పరిధిలోని కరీమాబాద్, ఉర్సు, శంభునిపేట, శివనగర్, రంగశాయిపేట, ఖిలావరంగల్, శివనగర్, మామునూరు, నాయుడు పెట్రోల్ పంప్, తిమ్మాపూర్, నక్కలపల్లి, రాంగోపాల్‌పూర్, సింగారం, దూపకుంట, వసంతపూర్‌లో రెండు రోజులు తాగునీటి సరఫరా బంద్ చేస్తున్నట్లు ఈఈ శ్రీనివాస్ తెలిపారు. మరమ్మతుల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

క్రిస్మస్‌కు విస్తృత ఏర్పాట్లు చేయాలి: మేయర్

వరంగల్, డిసెంబర్ 17: క్రిస్మస్‌కు విస్తృత ఏర్పాట్లు చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆమె క్రిస్మిస్‌తోపాటు అభివృద్ధి పనులపై సమీక్షించారు. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని 105 చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించాలన్నారు. చర్చి పరిసరాలను శుభ్రం చేయాలన్నారు. సమీక్షలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేశ్, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఈఈలు మహేందర్, సంతోష్ బాబు, శ్రీనివాస్, జేఏవో సరిత పాల్గొన్నారు.

ఆక్రమణలపై తహసీల్దార్ విచారణ

కాశీబుగ్గ, డిసెంబర్ 17: వరంగల్ 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లో ఇటీవల ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురైనట్లు నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. స్పందించిన వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, ఎనుమాముల సీఐ ఆలె రాఘవేందర్ మంగళవారం సందర్శించారు. ఈ మేరకు ఖాళీగా ఉన్న సుమారు 20 ప్లాట్లలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. బోర్డులు ఏర్పాటు చేసిన స్థలాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని వారు హెచ్చరించారు.

విలీనానికి గుండ్రపల్లి వాసుల ఆమోదం

నెక్కొండ, డిసెంబర్ 17: నెక్కొండ మున్సిపాలిటీ ఏర్పాటులో భాగంగా గుండ్రపల్లి, అమీన్‌పేట గ్రామాల విలీనానికి మంగళవారం సభలు నిర్వహించారు. గుండ్రపల్లిలో నిర్వహించిన గ్రామసభకు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, ఎస్సై మహేందర్ హాజరయ్యారు. అధికారులు పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించడంతో మున్సిపాలిటీలో గుండ్రపల్లిని విలీనం చేసేందుకు ఏకగ్రీవంగా ఆమోదించారు.

రోగుల తరలింపులో సిబ్బంది నిర్లక్ష్యం

- దవాఖానలో చేర్చకుండానే వదిలించుకుంటున్నవైనం
- ఇబ్బందులు పడుతున్న రోగులు, అటెండెంట్లు

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సిబ్బంది వదిలివెళ్లిన డయాలసిస్ పేషెంట్

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 17: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ఎంజీఎం దవాఖాన ఉద్యోగులు, సిబ్బంది వారిని వదిలించుకునేందుకు ప్రత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎంజీఎం దవాఖాన నుంచి కాకతీయ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలిస్తున్న రోగుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. రోగి పరిస్థితిని బట్టి ఒక వార్డు నుంచి మరో వార్డుకు తరలిస్తుంటారు. ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ సేవలను కేఎంసీ ఆవరణలో నిర్మించిన కాకతీయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించడంతో ఆయా విభాగాలకు తరలించాల్సిన రోగులను అంబులెన్స్ ద్వారా తీసుకెళ్తున్నారు. అయితే, సిబ్బంది మానవత్వం మరచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎంజీఎం వార్డులో నుంచి అంబులెన్స్‌లోకి తరలించిన పేషెంట్ కేర్ సిబ్బంది కాకతీయ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణ వరకే తమ బాధ్యతంటూ తప్పుకుంటున్నట్లు అటెండెంట్లు వాపోతున్నారు. అయితే, సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ఎంజీఎం దవాఖాన అండర్‌లోనే కొనసాగుతున్నందున ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పేషెంట్ వెంట వెళ్లాల్సిందేనని ఎంజీఎం ఉద్యోగులు అంటున్నారు. కానీ, సిబ్బంది మాత్రం అంబులెన్స్‌లో తరలించిన రోగులను దిక్కూమొక్కూలేని వారిలా హాస్పిటల్ ఆవరణలో దింపేసి, కేస్ షీట్‌ను చేతిలో పెట్టి వస్తున్నారు. పట్టించుకునే వారు లేక ఏ వార్డుకు, ఏ ఫ్లోర్‌కు వెళ్లాలో తెలియక రోగులు, అటెండెంట్లు నానా అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఏపీఎం నిర్లక్ష్యంపై రైతుల ఆందోళన

నిరసన తెలుపుతున్న రైతులు, ప్రజాసంఘాల నాయకులు

నల్లబెల్లి, డిసెంబర్ 17: ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఏపీఎం నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ రైతులు, ప్రజాసంఘాల నాయకులు మండల సమాఖ్య కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ మాట్లాడుతూ మండలంలో 25 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా, ఐకేపీ ఆధ్వర్యంలో తొమ్మిది కేంద్రాలను ఏపీఎం సునీత పర్యవేక్షించాల్సి ఉందన్నారు. కానీ, ఏపీఎం ప్రభుత్వం పంపిణీ చేసిన గన్నీ సంచులను గుట్టుచప్పుడు కాకుండా దళారులకు విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. అలాగే, టార్పాలిన్లు నేటికీ ఒక్క రైతుకు కూడా అందించలేదని ధ్వజమెత్తారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్లు, తాగునీటి వసతి కల్పించలేదన్నారు. తాలు, మట్టి పేరుతో నిర్వాహకులు అధికంగా కోత పెడుతూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరకుని రైతులతో మాట్లాడి శాంతింపజేశారు. నిరసనలో మాలమహానాడు జిల్లా నాయకుడు భట్టు సాంబయ్య, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు పులి రమేశ్, రైతులు అరుణ్, లింగయ్య పాల్గొన్నారు.

క్రీడాజ్యోతిని ప్రారంభిస్తున్న కలెక్టర్ సత్యశారద

ప్రతిభను వెలికితీసేందుకు దోహదం

మంత్రి కొండా సురేఖ

కాశీబుగ్గ, డిసెంబర్ 17: గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు దోహదం చేస్తాయని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలను మంగళవారం మంత్రి హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాశీబుగ్గలోని ఓసిటీ స్టేడియంలో కలెక్టర్ సత్యశారద జ్యోతిప్రజ్వల చేసి క్రీడా జ్యోతిని వెలిగించారు. జిల్లాలోని 13 మండలాల్లో సుమారు ఆరు వేల మంది క్రీడాకారులకు పోటీలు నిర్వహించి, ప్రతిభ ఆధారంగా జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు మంత్రి చెప్పారు. పారాలింపిక్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన దీప్తి, జీవన్, జ్యోతి జిల్లాకు వన్నె తెచ్చారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, డీఎస్‌డీవో సత్యవాణి, కైలాస్‌యాదవ్, వెంకటరమణ, దనరాజ్, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

వసతి గృహాలపై దృష్టి సారించాలి: కలెక్టర్

గిర్మాజీపేట, డిసెంబర్ 17: జిల్లాలోని వసతిగృహాల నిర్వహణపై సంబంధిత అధికారులు, వార్డెన్లు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. మంగళవారం ఆమె కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులతో వసతి గృహాల నిర్వహణ, ఏకరీతి ఆహార ప్రణాళిక అమలు, పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత తదితర అంశాలపై సమీక్షించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఈవో జ్ఞానేశ్వర్, జిల్లా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, ఆర్‌సీవోలు, డీసీవోలు, డీఎస్‌డీవోలు, వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. అలాగే, కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కు, విమానాశ్రయం, ఇన్నర్ రింగ్‌రోడ్డు, నేషనల్ హైవే గ్రీన్ కారిడార్ అంశాల పురోగతిని సమీక్షించారు. వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి పాల్గొన్నారు. తర్వాత క్రిస్మస్ విజయవంతంపై క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఆర్గనైజింగ్ కమిటీ(సీసీఓసీ)తో సమీక్షించారు.

వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

మృతుడి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, డిసెంబర్ 17: శివరామపురం(ఆర్‌అండ్‌ఆర్ కాలనీ) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త కడియం వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

అరెస్టయిన జీపీ కార్మికులు

జీపీ కార్మికుల ముందస్తు అరెస్టు

పర్వతగిరి, డిసెంబర్ 17: జీపీ కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు వద్ద ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పర్వతగిరిలో పలువురు జీపీ ఉద్యోగులను హైదరాబాద్‌కు వెళ్లకుండా మంగళవారం పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో పర్వతగిరి జీపీ ఉద్యోగులు మేడిశెట్టి కరుణాకర్, రజినీబాబు, వెంకన్న, కొమురయ్య ఉన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం

రాయపర్తి, డిసెంబర్ 17: వెంకటేశ